విద్యాశాఖ సారథులంతా మహిళలే



# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 27 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి



- రెండో దశలో మండలాలకు విస్తరించండి
- సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు పూర్తి అధికారాలు
- ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్
- అన్ని స్థాయిల్లో నిత్యం పర్యవేక్షించాలి : 'సీఎం ప్రజావాణి' సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 26 : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు (08.12. 2023) మహాత్మ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రతి మంగళవారం 'సీఎం ప్రజావాణి' కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడి కక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలను, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం

మిగతా 3లో..

## పోరాటాలతోనే సర్కార్ దిగొచ్చింది



- రెండున్నరేండ్లుగా అనేక ఉద్యమాలు చేశాం : ఆర్టీసీ కార్మిక జేఏసీ

మిగతా 2లో..

# కాంగ్రెస్ పోవడం ఖాయం..
# బీఆర్ఎస్ రావడం తథ్యం

- రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగింది శూన్యం
- వెయ్యి రోజులైనా ఆరు గ్యారెంటీల అమలులో విఫలం
- కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కటింగ్‌లు చేయడం
- తప్ప రాష్ట్ర ప్రజలకు రేవంత్‌రెడ్డి చేసిందేమీ లేదు
- గుర్తింపు లేమితో రేవంత్.. అందుకే అడ్డదిడ్డం మాటలు
- సీఎం పేరు పలుకాలంటేనే ముఖం తిప్పుకొంటున్నరు
- ఎన్నికల ముందు దానకర్ణుడు.. ఇప్పుడు కుంభకర్ణుడు
- రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- పార్టీలో చేరిన హుజూర్‌నగర్ ఫార్వర్డ్‌బ్లాక్ నేత రఘు



హైదరాబాద్, ఏప్రిల్ 26 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఆషామాషీవి కాదని.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా తెచ్చే ఎన్నికలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐడెంటిటీ క్రైసిస్‌తో బాధపడుతున్నారని, అందుకే కేసీఆర్‌పై నోటికొచ్చినట్టు వాగుతున్నారని ఎద్దేవా చేశారు. 2023 సాధారణ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని చెప్పారు. హుజూర్‌నగర్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెళ్లిపోయినా ఏకంగా 14 వేల ఓట్లు అదనంగా వచ్చాయని తెలిపారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకుడు కనీసం ఆయన సొంతూరులో సర్పంచ్‌ను కూడా గెలిపించుకోలేదని ఎద్దేవా చేశారు. పార్టీ నుంచి వెళ్లిపోయినవారు అనామకులుగా మిగిలి పోతారని, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ఉదంతమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఏదేమైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోవడం.. బీఆర్ఎస్ రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కొండాలక్ష్మణ్ బాపూజీ ఇంట్లో కేసీఆర్ నాయకత్వంలో 2001లో పురుడుపోసుకున్న

మిగతా 3లో..

## కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

- మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజల్లో ఆశ
- ఎప్పుడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్‌దే గెలుపు
- ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆరే నాడు అన్నిరంగాల్లో తీర్చిదిద్దారు
- బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



హైదరాబాద్, ఏప్రిల్ 26 : 'తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అన్న భావన రాష్ట్ర ప్రజల్లో రోజురోజుకూ బలపడుతుంది. ఆయనను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుంది. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పాలనను అందిస్తారు' అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అభిప్రాయపడ్డారు.

మిగతా 3లో..

## టేకాఫ్ అవుతుండగా ఇంజిన్‌లో మంటలు



- స్విస్ ఫ్లైట్‌లో ఆరుగురికి గాయాలు
- ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఘటన

మిగతా 2లో..

## పంటల కొనుగోలు బంద్?..

- చేతులెత్తేసిన సర్కార్.. కేంద్రంపై భారం
- పంటల సేకరణకు వేల కోట్లు మనం పెట్టలేం!
- ప్రభుత్వంపై భారం తగ్గాలంటే ఏదోఒకటి చేయాలి
- కొనుగోళ్లు తగ్గించేందుకు మార్గాల అన్వేషణపై వ్యవసాయ వర్సిటీకి బాధ్యతలు అప్పగిద్దామా?
- ఇటీవలి మంత్రివర్గ సమావేశంలో సీఎం రేవంత్, వ్యవసాయ మంత్రి తుమ్మల మధ్య సుదీర్ఘ చర్చ
- ఇప్పటికే కొనుగోళ్లలో కోత పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, ఏప్రిల్ 26 : మక్కలు, జొన్నలు, శనగలు, కందులు ఇలా వివిధ రకాల పంటల కొనుగోలును బంద్ చేద్దామా..? కొనుగోళ్లకు ఏటా వేలకు వేల కోట్లు ఇవ్వలేం. అందుకే పక్కన పెట్టేందుకు మార్గాల అన్వేషణను వ్యవసాయ యూనివర్సిటీకి అప్పగిద్దాం..

మిగతా 3లో..

## తండ్రీ కూతురు అనుమానాస్పద మృతి



- భార్య రమ్య, చిన్నకూతురు రతిక పరిస్థితి విషమం
- ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం

మిగతా 2లో..

## మూతపడిన పెట్రోల్ బంకులు..



- రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కొరత
- పెట్రోల్, డీజిల్ కోసం పడిగాపులు
- బ్లాక్ మార్కెట్‌లో విక్రయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోలియం కొరత ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. శనివారం సాయంత్రం నుంచి పెట్రోల్, డీజిల్ కోసం ఆటోలు, కార్లు, బైకుల యజమానులు

మిగతా 3లో..

## టాప్ 100 వేడి నగరాల్లో 95 భారత్‌లోనే!



మిగతా 3లో..

## బీర్పూర్ సొసైటీ గోదాం ముట్టడి



- గన్నీ బ్యాగుల పంపిణీలో సిబ్బంది తీరుపై రైతుల ఆగ్రహం

మిగతా 3లో..

## ఐఅండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ముకుందరెడ్డి



మిగతా 2లో..

## వైట్‌హౌస్ పాత్రికేయుల విందులో కాల్పుల కలకలం

- సురక్షితంగా బయటపడిన
- ట్రంప్ దంపతులు, మంత్రులు
- సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల అదుపులో నిందితుడు

వాషింగ్టన్ : అమెరికా శ్వేతసౌధం సమీపంలో శనివారం రాత్రి జరిగిన కాల్పుల ఘటన కలకలం రేపింది. వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో జరిగిన వైట్‌హౌస్ పాత్రికేయుల విందు కార్యక్రమ ంలో ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. అయితే ఈ ఘటనలో ఎవరూ గాయపడ లేదు. కాల్పులు జరిగిన వెంటనే దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్, విదేశాంగ మంత్రి మార్కె రుబియోలను అక్కడి నుంచి హుటాహుటిన తరలించా రు. ఐదు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పు లు జరిగాయని ఘటనా స్థలంలో ఉన్న కొందరు వ్యక్తులు తెలిపారు. ప్రాణభయం తో అనేక మంది అతిథులు టేబుల్స్ కింద దాక్కున్నారు. షాట్‌గన్, హ్యాండ్‌గన్‌తో పాటు అనేక కత్తులతో వచ్చిన నిందితుడు భద్రతా వలయాన్ని దాటుకొని లోపలికి ప్రవేశించి హఠాత్తుగా కాల్పులు మొదలు పెట్టాడు. కాగా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని, తామంతా క్షేమంగా ఉన్నా మని ట్రంప్ చెప్పారు. కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నా రని తెలిపారు. ఇరాన్‌పై తాము జరుపుతున్న యుద్ధానికి, ఈ దాడికి సంబంధం ఉన్నదని తాను అనుకోవడం లేదని అన్నారు. అయితే ఏదీ చెప్పలేమని వ్యాఖ్యానించారు. కాల్పులు జరిపేందుకు పథకాన్ని రూపొందించుకున్న నిందితుడు హోటల్ లోనే ఆయుధాన్ని సిద్ధం చేసుకున్నాడని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. శీతల పానీయాలు ఉంచే గది సమీపంలో పెద్దగా భద్రతా ఏర్పాట్లు ఉండవని

మిగతా 3లో..

## సైబర్ నేరగాళ్లపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0' నిఘా

### డైరెక్టర్ శిఖా గోయల్

హైదరాబాద్, ఏప్రిల్ 26 : రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసిఎస్బి) సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. గడిచిన రెండేళ్లలో అరెస్టయిన నేరగాళ్లు మళ్లీ నేరాల బాట పట్టకుండా ఉండేలా 'ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0' పేరిట భారీ నిఘా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడించారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రత్యేక తనిఖీలు ప్రారంభమయ్యాయని, శాంతిభద్రతల విభాగం పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ స్పష్టం చేశారు. 2024-25 కాలంలో తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 3,567 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేయగా, వారిలో రాష్ట్రానికి చెందిన 614 మంది ప్రధాన నిందితులపై ప్రస్తుతం ప్రత్యేక నిఘా ఉంచినట్లు ఆమె తెలిపారు. ఈ తనిఖీల కోసం 300 బృందాలు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగాయని, నిందితుల ప్రస్తుత నివాసం, వృత్తి, వారి ఆర్థిక లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నాయని శిఖా వివరించారు. ప్రతి నిందితుడి నివాసాన్ని జియో ట్యాగింగ్ చేయడం ద్వారా వారి కదలికలను నిరంతరం ట్రాక్ చేస్తున్నామని, వారు బెయిల్ నిబంధనలను అతిక్రమించకుండా చూస్తున్నామని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో 480 కేసులు.. సైబర్ నేరాల కేసుల్లో అరెస్టయిన వారిలో మ్యూల్ అకౌంట్ హోల్డర్లు (269), ఏజెంట్లు (155), చైల్డ్ సెక్షువల్



అబ్యూస్ మెటీరియల్ (సి ఎస్ ఏ ఎం ) నిందితులు (36), సైబర్ స్లేవరీకి పాల్పడేవారు (8) వంటి వివిధ రకాల నేరగాళ్లు ఉన్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు 335 మందిని భౌతికంగా తనిఖీ చేయగా వీరికి తెలంగాణలో 480 కేసులు, దేశవ్యాప్తంగా 1,233 కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించామని శిఖా గోయల్ తెలిపారు. వీరిలో 218 మంది ఆచూకీ లభించగా, 115 మంది పరారీలో ఉన్నారని, ముగ్గురు మరణించారని ఆమె వెల్లడించారు. ఈ

balagamtv100@gmail.com

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం రోజునఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ సాయికిరణ్, పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు..



## రాజీవ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా రాజీవ్ నగర్‌లో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, శివాని హాస్పిటల్స్ సౌజన్యంతో అది వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు వందలాది మందికి రక్తపోటు, మధుమేహం, శ్వాసకోశ మరియు దంత సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు డాక్టర్ కార్తికేయన్ మాట్లాడుతూ.. కాలుష్యం అనారోగ్యకర అలవాట్ల వల్ల శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నా యని, ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని కోరారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ దంత సంరక్షణే శరీర ఆరోగ్యానికి తొలిమెట్టు అని వివరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, ఒత్తిడి లేని జీవనం గడపాలని సూచించారు. హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అలువల ఈశ్వర్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. వార్డు కౌన్సిలర్ మామిడాల మహేశ్ మాట్లాడుతూ స్వచ్ఛంద సం స్థలు ఇలాంటి కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలగొండ ఆంజనేయులు, అంతడ్పుల రాము, శ్రీనివాస్, గద్దె ప్రకాశ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన స్వీయ గణన పూర్తి చేసిన ఎస్పీ మహేష్ బి.గితే



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** జనగణన-2027లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆది వారం ఎస్పీ మహేష్ బి.గితే స్వీయ గణన ప్రక్రియ లో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితేమా ట్లాడుతూ...ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణన ప్రక్రి యలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు.

# జనాభా గణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ,వేములవాడ:** దేశాభివృద్ధికి, సంక్షేమ పథకాల రూపకల్పనకు కీలకమైన జనాభా గణన--2026-27 ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనాభా గణన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 2011 తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం మళ్లీ ఇప్పుడు గణన ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని, అనంతరం మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని అన్నారు. వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరి 9 నుండి 28 వరకు పూర్తి స్థాయి గణన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయని, ప్రజలు అందించే సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని, ఇది ఆర్టీఐ చట్టం కిందకు కూడా రాదని అన్నారు . ప్రతి 800 మంది జనాభాకు లేదా 250 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ అందుబాటులో ఉంటారని అన్నారు.ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 34వ ప్రశ్నగా బీసీ గణనను కూడా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన చేపట్టిందని, కేంద్రం కూడా బీసీల లెక్కలు తీస్తేనే ఆ వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల వంటి కీలక అంశాలకు ఈ గణాంకాలు ప్రాతిపదిక అని, ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు సరైన వివరాలు అందించి సహకరించాలని కోరారు.

# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జన గణన 2027 లో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వీయ గణన (self enumeration) ప్రక్రియను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ https://se.census.gov.in. వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తి భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు సర్వే కోసం వచ్చే వారికి 34 ప్రశ్నలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. స్వీయ గణన లో భాగంగా ప్రజలు ఇచ్చే సమాచారంతో ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన (Self Enumeration) జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లా లోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనాభా గణన సంబంధించి 1025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చామని.తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి జన గణన అని, డిజిటల్ విధానం లో చేయనున్నారని అన్నారు.ఇప్పటి వరకు 1117 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, ఈడీఎం శ్రీనివాస్, ఎస్ ఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ 2027 జనాభా లెక్కల స్వీయ గణనలో కేంద్ర మంత్రి శ్రీ జీ.కిషన్ రెడ్డి



- ప్రజలంతా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరిన కేంద్ర మంత్రి
- సమ్మిళిత అభివృద్ధిలో జనాభా లెక్కలకు ఉన్న ప్రాముఖ్యతను వివరించిన జీ. కిషన్ రెడ్డి
- వికసిత్ భారత్ సాధనలో జనాభా లెక్కల గణాంకాలు కీలక పాత్ర : కేంద్ర మంత్రి

**హైదరాబాద్, 2026 ఏప్రిల్ 26:** 2027 జనాభా లెక్కలకు సంబంధించి తెలంగాణలో 2026 ఏప్రిల్ 26న స్వీయ గణన అధికారికంగా ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జీ. కిషన్ రెడ్డి.. నిర్ణీత ఆన్‌లైన్ జనగణన పోర్టల్ ద్వారా తన వివరాలను నమోదు చేశారు. తెలంగాణ జనగణన కార్యాలయం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి ప్రయాణంలో జనాభా లెక్కలు ఒక పునాది రాయి వంటివని అన్నారు. ప్రణాళికా రచన, సుపరిపాలన, సమానాభివృద్ధికి ఇవి కీలక సాధనాలుగా ఆయన అభివర్ణించారు. సమర్థవంతమైన విధాన రూపకల్పన, సమ్మిళిత వృద్ధికి ఖచ్చితత్వంతో కూడిన సమగ్రమైన గణాంకాలు చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. 2027 జనాభా లెక్కల ప్రాముఖ్యతను వివరించిన జీ. కిషన్ రెడ్డి... ఆధునిక డిజిటల్ సాంకేతికతను ఉపయోగించటం ద్వారా ఇదొక పరివర్తనాత్మక దశగా నిలుస్తుందని పేర్కొన్నారు. తద్వారా పారదర్శకత, సామర్థ్యం, సమ్మిళితత్వం మరింత పెరుగుతాయని ఆయన అన్నారు. 2026 ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన సౌకర్యం అందుబాటులో ఉంటుందని.. ఆ తర్వాత 2026 మే 11 నుంచి జూన్ 9 వరకు గృహ జాబితా సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇది సమగ్ర సమాచార సేకరణకు బలమైన పునాది వేస్తుందని ఆయన వివరించారు.దేశవ్యాప్తంగా ఉన్న సామాజిక-ఆర్థిక పరిస్థితులపై 2027 జనాభా లెక్కలు స్పష్టమైన అవగాహనను కల్పిస్తాయని.. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడటంలో ఇవి సహాయపడతాయని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.జనాభా లెక్కల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరిన కేంద్ర మంత్రి.. ఇందులో ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. సేకరించే ప్రతి సమాచారం దేశ భవిష్యత్తుతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ జనాభా లెక్కల డైరెక్టరేట్ సంచాలకులు భారతి హోళికేరి మాట్లాడుతూ.. అధికారిక వెబ్‌సైట్ అయిన https://se.census.gov.in లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని, తద్వారా జనాభా లెక్కల్లో నేరుగా పాల్గొనవచ్చని తెలిపారు. సమర్పించిన సమాచారం పూర్తి గోప్యంగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. సమాచారాన్ని సమర్పించిన వెంటనే ఒక 'స్వీయ గణన ఐడీ' వస్తుందని.. ఆ తర్వాత జనగణన అధికారి (ఎన్యూమరేటర్) దానిని పరిశీలించి ఖరారు చేస్తారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వీ. కర్ణన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ సొసైటీ గోదాం ముట్టడి



- గన్నీ బ్యాగుల పంపిణీలో సిబ్బంది తీరుపై రైతుల ఆగ్రహం

**బాన్సువాడ రూరల్, ఏప్రిల్ 26:** గన్నీ బ్యాగుల పంపిణీలో అధికారులు, సిబ్బంది తీరును నిరసిస్తూ కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని సహకార సంఘాన్ని 500 మంది రైతులు ఆదివారం ముట్టడించారు. ధాన్యం ఆరబెట్టి రోజులు గడుస్తున్నా, గన్నీ బ్యాగుల కొరత పేరుతో ధాన్యాన్ని కాంటా చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కొంతమంది సిబ్బంది బడా రైతులతో కుమ్మక్కై వారికే గన్నీ బ్యాగులు ఇస్తున్నారని ఆరోపించారు. గన్నీ బ్యాగులు లేక ధాన్యం కల్లాల్లోనే ఉన్నదని, తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.

# ఐఅండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ముకుందరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా నియమితులైన ముకుందరెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాసబ్ ట్యాంక్‌లోని ఐఅండ్ పీఆర్ కమిషనరేట్‌లో పలు ఫైళ్లపై సంతకాలు చేశారు.

# సైబర్ నేరగాళ్లపై 'ఆపరేషన్ క్రాక్ డౌన్ 2.0'

- 2024-25లో 3,567 మంది అరెస్టు : శిఖాగోయెల్



**హైదరాబాద్, ఏప్రిల్ 26 :** రాష్ట్రంలో సైబర్ నేరాలను అరికట్టడమే లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రంగం లోకి దిగింది. శాంతి భద్రతల విభాగం పోలీసులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్రాక్ డౌన్ 2.0'ను ప్రారంభించినట్టు డీజీ శిఖాగోయెల్ వెల్లడించారు. ఆదివారం ఆమె ప్రకటన విడుదల చేశారు. గతంలో అరెస్టయిన నేరగాళ్లు మళ్లీ నేరాలకు పాల్పడకుండా నిరోధించడమే ఈ భారీ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 2024-2025 మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,567 మంది సైబర్ నేర గాళ్లను అరెస్ట్ చేసినట్టు చెప్పారు. వీరిలో తెలంగాణకు చెందినవారు 614 మంది ఉండగా, వారి ప్రస్తుత కార్యకలాపాలపై పోలీసులు నిఘా పెట్టారని తెలిపారు. వీరిలో ప్రధానంగా మ్యూల్ అకౌంట్ హోల్డర్లు 269 మంది, ఏజెంట్లు 155 మంది, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్(సీఎస్ఏఎమ్) నిందితులు 36 మంది, సైబర్ స్లేవరీ, ఫేక్ సిమ్ డీలర్లు, బ్యాంక్ ఉద్యోగులు తదితరులు ఉన్నట్టు తెలిపారు. ఆపరేషన్ క్రాక్‌డౌన్ 2.0ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ నేతృత్వంలో 300 బృందాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

balagamtv100@gmail.com

## రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి

హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్‌స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత మండల స్థాయిలో నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలను ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని సూచించారు. సంబంధిత విభాగాలకు పంపించి, వాటి పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలన్నారు. ఆలస్యం జరగకూడదని సూచించారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం అన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణి కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒకస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, పై స్థాయి అధికారికి అర్జీ అందేలా, ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతిని తెలుసుకునేలా వీలుండాలన్నారు. ఎక్కడైనా ఆలస్యం జరిగితే, సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతోందన్నారు. కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న పార్టీ నిర్వహించే రజతోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్నిరంగాల్లో జరుగుతున్న వివక్షకు నిరసనగా కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవిని తృణప్రాయంగా త్యజించి 2001 ఏప్రిల్ 27న బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఉద్యమనేతగా కేసీఆర్ అహింసామార్గాన ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక, అన్నిరంగాల్లో దేశంలోనే అగ్రగ్రామిగా తీర్చిదిద్దారని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ సుపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఉన్నతవిద్యను అన్ని వర్గాల వారికి చేరువ చేశారని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో గురుకులాలు స్థాపించారని, విదేశీ విద్య కోసం బలహీన వర్గాల విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.20 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించారని గుర్తుచేశారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించారని వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న జీఎస్డీపీ రూ.5,05,849 నుంచి 2023 నాటికి రూ.15,10,000కు, తలసరి ఆదాయం రూ.1,24,104 నుంచి 2023 నాటికి 3,56,000కు చేరేలా కేసీఆర్ తన పాలనా దక్షత ప్రదర్శించారని కొనియాడారు. వేగవంతంగా సాగునీటి అవకాశాలను పెంచిన కేసీఆర్.. 2023 నాటికి 233 లక్షల ఎకరాలకుసాగువిస్తీర్ణాన్ని పెంచిదేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తీర్చిదిద్దారని వివరించారు. ఐటీఉత్పత్తులు 2014 నాటికి కేవలం రూ.57,000 కోట్లు ఉంటే 2023 నాటికి దానిని 2,70,000 కోట్లకు చేరేలా చొరవ చూపారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలు కలకాలం నిలిచిపోతాయని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పేరిట నిర్మించి రాష్ట్ర సచివాలయం దేశంలోనే అద్భుత కట్టడంగా నిలిచిందని కొనియాడారు. దాని సమీపంలోనే 125 అడుగుల అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారని తెలిపారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా మరో 23 జిల్లాలను ఏర్పాటు చేసి అధునాతన సదుపాయాలతోఆయా జిల్లాల్లో కలెక్టరేట్లను నిర్మించారని వివరించారు. రాష్ట్రంలో పలుచోట్ల ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్, డీజిల్‌కొరతనునివారించాలనిప్రభుత్వాన్ని కోరారు. వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. బంకుల వద్ద వాహనదారులు పెద్ద ఎత్తున బారులు తీరారని తెలిపారు.

## పంటల కొనుగోలు బంద్?..

అనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ చర్చ జరిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మక్కలు కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు రూ. 4వేల కోట్ల బ్యాంకు గ్యారెంటీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే ఈ సందర్భంగా కొనుగోలుపై క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగినట్టు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రులంతా ఒకే విధంగా స్పందించినట్టుగా సమాచారం. మక్కల కొనుగోలుకు ఇంత డబ్బు అవసరమా..? అనేలా వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మంత్రులంతా కూడా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వైపు ఒక విధంగా చూసినట్టు తెలిసింది. దీంతో వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల.. ఇతర మంత్రులకు ఘాటుగానే స మాధానం ఇచ్చినట్టుగా సమాచారం. 'నాకేం అ వసరం లేదు. మీరు కొనుగోలు చేయాలని చెబి తే కొంటాం. లేకుంటే వదిలేస్తాం. ఈ బ్యాంకు గ్యారెంటీల నిధులు మొత్తం రైతుల ఖాతాల్లోకే వెళుతుంది.' అంటూ సమాధానం చెప్పినట్టుగా తెలిసింది. ఈసందర్భంగా సీఎం కల్పించుకొని సర్దిచెప్పినట్టుగా సమాచారం. పంటల కొనుగోలుపై ఏం చేద్దామంటూ ఆయన ఇతర మంత్రులను ప్రశ్నించినట్టుగా తెలిసింది. అయితే ఒక్కసారిగా బంద్ చేస్తే రైతుల్లో వ్యతిరేకత వస్తుందని, దీన్ని నెమ్మదిగా తగ్గించే ప్రయత్నం చేయాలనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు తెలిసింది. కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే పంటల కొనుగోలు అరకొరగా చేస్తున్నది. గురువారం క్యాబినెట్ భేటీలో జరిగిన చర్చను గమనిస్తే ఇకపై పంటల కొనుగోలు కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి సీజన్‌లోనూ సకాలంలో పంటలు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారిందనే విమర్శలున్నాయి. ముఖ్యంగా మక్కలు, జొన్నలు, శనగలు, కందులు, సన్‌ఫ్లవర్ పంటలు కొనుగోలు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తేగానీ కొనుగోళ్లను ప్రారంభించని పరిస్థితి నెలకొన్నది. అది కూడా అరకొరగా కొనుగోలు చేసి మమా అనిపించేస్తున్నది. ఇందుకు తాజా కొనుగోళ్లే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. 30 లక్షల టన్నుల మక్కలు ఉత్పత్తి కాగా కేవలం సగం మక్కల కొనుగోలుకు మాత్రమే ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఇక జొన్నల కొనుగోలును పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇప్పటివరకు జొన్నల కొనుగోలుకు సంబంధించి ఆమోదమే తెలుపలేదు. జొన్నల కొనుగోలుకు సంబంధించిన ఫైల్ సీఎం రేవంత్‌రెడ్డి వద్ద పెండింగ్‌లో ఉన్నట్టుగా తెలిసింది. ఓవైపు పంటలు కోసి మార్కెట్లో మద్దతు ధర దక్కక రైతులు గగ్గోలు పెడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కొనుగోళ్లకు ఆమోదం ఇవ్వకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే శనగ కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఆధారపడింది. కేంద్రం 29వేల టన్నులకు ఆమోదం ఇవ్వగా ఆ కోటా పూర్తయింది. ఇప్పుడు రాష్ట్ర కోటాలో కొనుగోలు చేయాల్సి ఉండగా.. సర్కార్ మాత్రం సడీసప్పుడు చేయడంలేదు. ఇలా రైతుల నుంచి పంటల కొనుగోళ్లకు కాంగ్రెస్ సర్కారు సుముఖంగా లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ పోవడం ఖాయం.. బీఆర్ఎస్ రావడం తథ్యం

గులాబీ పార్టీకి దేశంలోనే ఎంతో విశిష్టత ఉన్నదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హుజూర్‌నగర్‌కు చెందిన ఫార్వర్డ్ బ్లాక్ నేత పిల్లుట్ల రఘు పెద్ద సంఖ్యలో తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల పేరిట ఆశలు కల్పించి ఓట్లేయించుకున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిండా ముంచిందని మండిపడ్డారు. 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

## మూతపడిన పెట్రోల్ బంకులు..

బంకుల వద్ద క్యూ కడుతున్నారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లపై ఆధారపడుతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ ..ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం నేపథ్యంలో క్రూడాయిల్ సరఫరా తగ్గింది. బంక్ యజమానులు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్లాక్‌లో లీటర్ పెట్రోల్ ధర సమారు 300, డీజిల్ ధర 280కి చేరింది. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని అన్ని బంకుల్లోనూ రెండురోజులుగా నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. డిమాండ్‌కు సరిపడా ఇంధనం సరఫరా కాకపోవడంతో యజమానులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు స్టాక్ వస్తున్నప్పటికీ గంటల వ్యవధిలోనే అయిపోతున్నది. ఆ సమయంలో వాహనదారులు బారులుదీరాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. కొన్నిచోట్ల ఒక్కో వాహనానికి లీటర్ పెట్రోలు మాత్రమే పోస్తున్నారు. ఇక డీజిల్ పరిస్థితి కూడా ఏమి తీసిపోలేదు. పెద్దపెద్ద వాహనదారులు, వ్యవసాయదారులు ముం దుజాగ్రత్తగా క్యాన్ల కొద్దీ పెట్రోల్, డీజిల్‌ను నిల్వ చేసుకుంటున్నారు. స్టాక్ పాయింట్ నుంచి సగానికి సగం సరఫరా పడిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలుస్తున్నది.

## వైట్‌హౌస్ పాత్రికేయుల విందులో కాల్పుల కలకలం

తెలుసుకున్న నిందితుడు కోలో టామోస్ అలెన్ అక్కడే దాక్కున్నాడని, ఓ బ్యాగు నుంచి పొడవైన తుపాకీని బయటికి తీశా డని, ఆ తర్వాత ఆకస్మికంగా విందు జరుగుతున్న బాల్ రూమ్ వైపు ఆ తుపాకీ పట్టుకొని పరుగులు తీశాడని వివరించా రు. ఆ వెంటనే విచక్షణా రహితంగా అన్ని వైపులా కాల్పులు జరిపాడని తెలిపారు. దీంతో అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా దళాలు అతనిని పట్టుకునేందుకు పరుగులు తీశారు. డొనాల్డ్ ట్రంప్, ఆయన క్యాబినెట్ సహచరులు హాజరైన విందులో కాల్పుల కు పాల్పడిన నిందితుడు ఒక ఉన్నత విద్యావంతుడని తెలిసింది. దర్యా ప్తు బృందాలు అతనిని కోలో టామోస్ అలెన్‌గా గుర్తించారు. అతను కాలిఫోర్ని యాలోని లాస్ ఏంజెల్స్ శివారులో ఉన్న టోరెన్స్ ప్రాంతానికి చెందిన వాడు. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీలో 2017లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ చదివాడు. విద్యార్థిగా ఉన్న సమయంలోనే వీల్‌చైర్స్‌కు అత్యవసర బ్రేకులను ప్రయోగాత్మకంగా తయారు చేసి ప్రశంసలు పొందాడు. ఆ తర్వాత కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. 2018లో ఓ వీడియో గేమ్‌ను తయారు చేసి ట్రేడ్‌మార్క్ కోసం రిజిస్టర్ చేసుకున్నాడు.

# పోరాటాలతోనే సర్కార్ దిగొచ్చింది

- రెండున్నరేండ్లుగా అనేక ఉద్యమాలు చేశాం : ఆర్టీసీ కార్మిక జేఏసీ




హైదరాబాద్, ఏప్రిల్ 26 : కార్మికుల పోరాటం, శంకర్‌గౌడ్ ప్రాణత్యాగం వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని ఆర్టీసీ కార్మిక జేఏసీ పేర్కొన్నది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు, కార్మికుల పోరాటాలను కొనియాడుతూ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. జేఏసీ ఆధ్వర్యంలో రెండున్నరేండ్ల నుంచి అనేక ఉద్యమాలు చేశామని, ఉద్యమ కార్యాచరణ ఫ లితంగానే పోరాటం సఫలీకృతమైందని జే ఏసీ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన చర్చల్లో యూనియన్ కార్యకలాపాల ను అనుమతించి గుర్తింపు సంఘ ఎన్నిక లకు అంగీకరించారని చెప్పారు2021 వే తన సవరణ 11శాతానికి పెంచేందుకు అంగీకరించడంతో ఈనెల 1వ తేదీ నుంచే దానిని అమలు చేయడం, ఏరియర్స్ రిటైర్మెంట్ తర్వాత ఇవ్వడానికి అంగీకారం చె ప్పారని పేర్కొన్నారు. బ్రెడ్ విన్నర్ సీమ్ ద్వారా రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వడానికి అంగీకరించారని, ఆ పథకం కింద జాయిన్ అయిన తేదీ నుంచి రెగ్యులర్ ఉద్యోగులుగా ఉండటానికి ప్రభుత్వం అంగీకరించినట్టు తెలిపారు. సమ్మెలో పా ల్గొన్న బ్రెడ్ విన్నర్ సీమ్, ఔట్‌సోర్సింగ్, రెగ్యులర్ ఉద్యోగులందరినీ షరతులు లే కుండా విధుల్లోకి తీసుకోవాలని ఆదేశిస్తూ సమ్మె చేసిన కాలానికి కూడా జీతం చెల్లించాలని యాజమాన్యాన్ని ప్రభుత్వం ఆదేశించిందని జేఏసీ నేతలు పేర్కొన్నారు.

### శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం

అమరుడు శంకర్‌గౌడ్ కుటుంబానికి జేఏసీ నేతలు ప్రగాఢ సంతాపం తెలిపి సానుభూతి ప్రకటించారు. వా రి కుటుంబానికి అన్ని విధాలుగా స హాయ సహకారాలు అందిస్తామని తె లిపారు. చర్చల సందర్భంగా మంత్రులతో ఎప్పటికప్పుడు సమస్యల పరిషారం కోసం కృషి చేసిన సీపీఐ ఎ మ్మెల్యే కూనంనేని, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మీడియా, ఎస్‌డబ్ల్యూఎఫ్, టీజేఎంయూ, ఇతర యూ నియన్లకు ధన్యవాదాలు తెలిపారు.

# భార్య చేతిలో భర్త హతం

- నాన్ వెజ్ వండలేదని ప్రశ్నించినందుకు ఘాతుకం
- కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘటన




కామారెడ్డి, ఏప్రిల్ 26 : నాన్‌వెజ్ వండలేదని ప్రశ్నించినందుకు భర్తను క్షణికావేశంలో భార్య హత మార్చింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్నది. పట్టణ సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గోసంగి కాలనీలో శివాజీ– లక్ష్మి దంపతులు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం రాత్రి భార్య భర్త చిన్నపాటి గొడవ పడ్డారు. ఈ క్రమంలో తనకు నాన్‌వెజ్ ఎందుకు వండలేదని భార్యను ప్రశ్నించగా క్షణికావేశంలో ఆమె కొడవలితో శివాజీ మెడ పై దాడి చేసింది. ఈ దాడిలో శివాజీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృత దేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్య లక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తండ్రి మృతి చెందడం, తల్లి జైలు పాలు కావడంతో పిల్లలు అనాథలుగా మారారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# టాప్ 100 వేడి నగరాల్లో 95 భారత్‌లోనే!



న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : ఈ సారి ఎండలతో భారత్ అల్లాడిపోతున్నది. భారత్‌లోని అనేక నగరాలు నిప్పుల కుంపటిలా మారాయంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో టాప్ 100 అత్యంత వేడి నగరాల్లో 95 భారత్‌లో ఉన్నాయంటూ 'ఏక్యూఐ.ఇన్' రియల్‌టైమ్ గ్లోబల్ టెంపరేచర్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 24 సాయంత్రం 5 గంటలకు తీసుకున్న డాటా ప్రకారం, టాప్–20 వేడి నగరాల్లో ప్రయాగ్‌రాజ్ (44 డిగ్రీల సెల్సియస్), అలహాబాద్, మొరాదాబాద్ తదితర నగరాలు ముందున్నాయి. భారత్ ఉపఖండమంతటా ఉష్ణోగ్రత, వేడి గాలుల తీవ్రత పెరిగింది. మహారాష్ట్ర, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భూమిపై అత్యంత వేడితో ఉన్న ప్రాంతంగా భారత్ కొనసాగుతున్నదని నివేదిక పేర్కొన్నది. డజనుకుపైగా నగరాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటింది.

# విద్యాశాఖ సారథులంతా మహిళలే



హైదరాబాద్, ఏప్రిల్ 26 : రాష్ట్రంలో అత్యంత కీలకమైన విద్యాశాఖ రథ సారథులంతా మహిళలే. ఇప్పటికే ఇద్దరు మహిళా ఐఏఎస్‌లు సారథ్యం వహిస్తుండగా, ఇదే కోవలో ఇంటర్ బోర్డు నూతన కార్యదర్శిగా అభిలాష అభినవ్‌ను స ర్కార్ నియమించింది. ఇప్పటిదాకా విద్యాశాఖ కార్యదర్శిగా యోగితారా ణా, సాంకేతిక, కళాశాల విద్యాశాఖ కమిషనర్‌గా శ్రీదేవసేన కొనసాగుతున్నారు. తాజాగా ఇంటర్‌బోర్డు కార్యదర్శిగా మహిళా అధికారినే సర్కార్ ని యమించింది. దీంతో మూడు కీలక పదవుల్లో మహిళా అధికారులే ఉన్నా రు. కిందిస్థాయి హోదాల్లోనూ వారి నాయకత్వమే ఉన్నది. ఇంటర్ బోర్డు కీలక పదవుల్లోనూ వారే ఉన్నారు. ఇంటర్ పరీక్షల విభాగం కంట్రోలర్ గా జయప్రదాబాయి సేవలందిస్తున్నారు. అకాడమిక్ విభాగం జా యింట్ సెక్రటరీగా వసుంధర, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ విభాగం ఇన్‌చార్జిగా జ్యోత్స్న కొ న సాగుతున్నారు. పాఠశాల విద్యాశాఖలోనూ మహిళా అధికారులదే హవా గా కొనసాగుతున్నది. ఈ శాఖలోని కీలక పోస్టుల్లో మహిళ అధికారులే ఉన్నారు. సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా రాధారెడ్డి, మధ్యాహ్న భోజన పథకం అదనపు డైరెక్టర్‌గా జీ ఉషారాణి, జవహర్ బాల భవన్, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ డైరెక్టర్‌గా విజయలక్ష్మీబాయి, సమగ్రశిక్ష ఆర్జేడీగా వెంకటనర్సమ్మ కొనసాగుతున్నారు.

# నేడు 'కాళేశ్వరం'పై రేవంత్ సమీక్ష



హైదరాబాద్, ఏప్రిల్ 26 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల మరమ్మతు పనుల పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి నేడు మరోసారి సమీక్షించను న్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్మాణ ఏజెన్సీలు, సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్న సంస్థలు, ఇరిగేషన్‌శాఖ అధికారులతో చర్చించనున్నారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కూడా సమాలోచనలు జరుపనున్నట్లు సమాచారం. తమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణం, అక్కడి నీటి తరలింపు అంశానికి సంబంధించిన అలైన్‌మెం ట్‌పై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించనున్నారని తెలిసింది. అందుకు అనుగుణంగా సిద్ధమై రావాలని సీఎంవో నుంచి ఇప్పటికే సమాచారం అందినట్లు ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# టేకాఫ్ అవుతుండగా ఇంజిన్‌లో మంటలు

- స్విస్ ఫ్లైట్‌లో ఆరుగురికి గాయాలు
- ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఘటన




న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : న్యూఢిల్లీ విమానాశ్రయంలో శనివారం అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. జ్యూరిచ్ వెళ్లాల్సిన విమానం టేకాఫ్ అవుతుండగా ఇంజిన్ విఫలమై మంటలు చెలరేగాయి. వెంటనే పైలట్ విమానాన్ని నిలిపేయడంతో నలుగురు చిన్నారులు సహా 226 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఆరుగురు ప్రయాణికులకు మాత్రం గాయాలయ్యాయి. అత్యవసర ద్వారాల ద్వారా ప్రయాణికులందరినీ కిందకు దించారు. ప్రమాదం వల్ల ఎయిర్‌పోర్ట్‌లో ఇతర విమానాల ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదని విమానాశ్రయం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి గురైన విమానం (ఎల్‌ఎక్స్147) స్విస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ330 ఎయిర్‌బస్ అని తెలిసింది. ఎడమ ల్యాండింగ్ గేర్‌లో పొగ రావడం వల్ల ప్రమాదం జరిగిందన్న విషయాన్ని గుర్తించారు. ఇదే ఢిల్లీ విమానాశ్రయంలో పది రోజుల క్రితం స్పైస్ జెట్ విమానం ఆకాశ ఎయిర్ లైన్స్ విమానాన్ని ఢీ కొట్టింది.

# తండ్రీ కూతురు అనుమానాస్పద మృతి

- భార్య రమ్య, చిన్నకూతురు రితిక పరిస్థితి విషమం
- ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం



హైదరాబాద్, ఏప్రిల్ 26 : అనుమానాస్పద స్థితిలో తండ్రి, పెద్ద కూతురు మృతిచెందిన ఘటన ఖమ్మం నగరంలో ఆదివారం రాత్రి వెలుగుచూసింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేలకొండపల్లి మండలం బోదులబండకు చెందిన కనతాల రాము (32), రమ్య, పెద్దకుమార్తె దివ్య(5), చిన్న కుమార్తెతో కలిసి ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం సాయిబాబా ఆలయం సమీపంలో అద్దెకు ఉంటున్నారు. రాము ఓ ఆన్‌లైన్ పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవని బంధువులు పేర్కొంటున్నారు. రెండురోజులుగా ఇంట్లో నుంచి కుటుంబ సభ్యులెవ్వరూ బయట కనిపించలేదు. ఆదివారం ఉదయం రమ్య, చిన్న కూతురు రితిక బయటకు వచ్చినట్టు స్థానికులు తెలిపారు. సాయంత్రం వారు నివాసం ఉంటున్న ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతోపాటు మృతుడి బంధువులు వారి ఇంటిని పరిశీలించగా రాము, దివ్య విగత జీవులుగా రక్తపు మడుగులో పడిఉన్నారు. మృతదేహాలు కుళ్లే స్థితిలో ఉన్నాయి. వారికి సమీపంలోనే మృతుడి భార్య రమ్య అపస్మారకస్థితిలో ఉండగా, చిన్న కుమార్తె రితిక గాయాలతో పక్కనే బిక్క ముఖంతో ఉంది. గమనించిన స్థానికులు వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకుని రమ్య, రితికను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రాము, దివ్య మృతదేహాలను ఖమ్మం జిల్లా ప్రధాన దవాఖానకు తరలించారు. ఫోరెన్సిక్ బృందం నమూనాలను సేకరించారు. తండ్రీకూతురు ఇద్దరూ తీవ్రగాయాలతో మృతి చెందడంతోపాటు చిన్న కుమార్తెకు నుదిటిపై గాయంకావడంతో హత్యనా.. ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని ఖమ్మం టూటౌన్ సీఐ బాలకృష్ణ తెలిపారు.

# క్రికెట్ చుట్టూ తిరిగే 'కన్న'



మాధురి ప్రజెంట్స్, పాషనేట్ ఫిలిం మేకర్స్, సినిమాటిక్ విజువల్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కన్న'. ఎస్ఎన్ రాజశేఖర్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రత టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హీరోలు చైతన్య రావు, కార్తిక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, మంజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు. చైతన్యరావు చేతులు మీదుగా టీజర్ విడుదల అయింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ టీజర్ లాంచ్‌లో హీరో కార్తీక్ శివన్, హీరో యిన్ గీతికా రథన్, కిట్టయ్య, రూపేష్, ప్రేమ్ కృష్ణ , సూరజ్, రామ్ పటాస్, వేణు, డైరెక్టర్ నాని కాసరగడ్డ, రవీంద్ర, వెంకీ, మురళి, బంటు, మంజు వెంకట్, దేవా, బదావనం టీమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ కృష్ణ మాట్లాడుతూ, 'డైరెక్టర్ ఎంతో సహనంతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాకి ఒక నిర్మాతగా ఉన్నా ఓ అసిస్టెంట్‌గా వర్క్ చేశాను. ఈ సినిమాలో యాక్ట్ చేసిన నటీనటులకు, టెక్నిషన్స్‌కు ధన్యవాదాలు' అని తెలిపారు. 'ఈ టీజర్‌ని టీజర్‌ల్లా కాదు ఒక ట్రైలర్ చూసినట్లు తృప్తిగా ఉంది. ఈ సినిమా ప్యాష నేట్‌తో తటటరకేక్కించనట్లు అర్థం అవుతోంది. ఈ ఐపిఎల్ సీజన్‌లో ఇది రైట్ సినిమా, కచ్చింతంగా ప్రేక్షకులకు నచ్చుతుందని తెలిపారు' అని డైరెక్టర్ నాని కాసరగడ్డ చెప్పారు. 'ఈ సినిమా క్రికెట్ చుట్టూ సీరి యస్‌గా కాదు చాలా సరదాగా, మన చిన్న తనంలోని చాలా విషయాలను గుర్తు చేస్తుంది' అని డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి చెప్పారు.

# అందరికీ కనెక్ట్ అయ్యే కథ..



తరుణ్ భాస్కర్ న్యూ-ఏజ్ ఎంటర్‌టైనర్ 'గాయపడ సింహం'తో అలరించబోతున్నారు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం మే 1న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. పవన్ సాదినేని సమర్పణలో ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ బ్యానర్ల పై కళ్యాణ చక్రవర్తి మంథిన, భాను కిరణ్ ప్రతాప, విజరు కష్ణ లింగమనేని, ఉమేష్ బన్సల్ నిర్మించారు. తాజాగా హీరో దుల్కర్ సల్మాన్ ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"గాయపడ్డ సింహం' టైటిల్ విన్నప్పటినుంచే నాకు చాలా క్యూరియాసిటీ కలిగింది. 'ఆకాశంలో ఒక తార' సినిమా చేస్తున్నప్పుడు పవన్ ఈ సినిమా గురించి ప్రతిదీ చెప్తుండేవారు. ఇందులో నటిస్తున్న అందరూ నా మంచి ఫ్రెండ్స్. ట్రైలర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ప్రతి విజువల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇది తప్పకుండా బిగ్ సమ్మర్ బ్లాక్‌బస్టర్ అవుతుందని నమ్మకం ఉంది. ఈ సబ్జెక్ట్ అందరికీ రిలేటబుల్‌గా ఉంటుంది. మనలో చాలామంది ఎప్పుడో ఒకసారి అమెరికా వెళ్లాలని కల కంటారు.

కాబట్టి ఆడియన్స్ ఖచ్చితంగా కనెక్ట్ అవుతారు. కశ్యప్ చక్కగా డైరెక్ట్ చేయడంతో పాటు మంచి క్యారెక్టర్ చేశారు. జెడి సినిమాలు చిన్నప్పటి నుంచి చుస్తున్నాను. ఆయన వర్క్ అంటే నాకు ఇష్టం. పవన్‌తో చేస్తున్న 'ఆకాశంలో ఒక తార' నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. పవన్ కూడా మల్టీ టాస్కర్. ఈ సినిమాను ఆయన ప్రజెంట్ చేస్తున్నారు. మంచి సినిమాను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. గ్రేట్ కంటెంట్‌తో వస్తోంది. తప్పకుండా అందరూ థియేటర్‌లో ఎంజారు చేసేలా ఉంటుంది' అని తెలిపారు.

# కేరళలో కీలక యాక్షన్ షెడ్యూల్



కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజాగా కేరళలో 15 రోజుల బ్రూటల్ యాక్షన్ ప్యాక్డ్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. కేచా ఖంపక్డీ మాస్టర్ హై వోల్టేజ్ యాక్షన్ కొరియోగ్రఫీని అందిస్తున్నారు. రష్మికతో పాటు కీలక నటీనటులు పాల్గొంటున్న ఈ యాక్షన్ షెడ్యూల్ సినిమాలో మేజర్ హైలెట్‌గా ఉండబోతుంది. ఈ సినిమాలో రష్మిక ఒక గోండ్ గిరిజన అమ్మాయిగా కనిపించనుంది. ఈ పాత్రకు ఎమోషనల్ డెప్త్‌తో పాటు శారీరక దృఢత్వం కూడా అవసరం. ఇందుకోసం రష్మిక అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండి లాంగ్ పర్య వేక్షణలో బ్యాంకాక్‌కు వెళ్లి కఠినమైన స్టంట్, కాంబాట్ ట్రైనింగ్ తీసుకున్నారు. రోజుకు దాదాపు ఎనిమిది గంటల పాటు అడ్వాన్స్డ్ స్టంట్స్, హ్యాండ్ టు హ్యాండ్ ఫైట్, హై స్పీడ్ యాక్షన్ టెక్నిక్స్ నేర్చుకున్నారు.

రష్మిక ఇప్పటివరకు చూడని ఇంటెన్స్, ఎక్స్‌ప్లోసివ్ అవతార్‌లో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రవీంద్ర పుల్లె, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, సంగీతం: జేక్స్ బిజోరు, డిఓపి: శ్రేయాస్


# రావు బహదూర్ ఆగమనం అప్పుడే

సత్యదేవ్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'రావు బహదూర్'. వెంకటేశ్ మహా దర్శకుడు. చింతా గోపాలకృష్ణారెడ్డి, అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర నిర్మాతలు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నమ్రత శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో రానున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణదశలో ఉన్నది. జూన్ 5న థియేటర్లలో విడుదల చేయనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో రావు బహదూర్‌గా రాయల్‌గా కనిపిస్తున్న సత్యదేవ్‌ని చూడొచ్చు. సంప్రదాయ దుస్తుల్లో, అధికారదర్పంతో కనిపిస్తున్న సత్యదేవ్, తలపాగాపై కనిపిస్తున్న ఆ పురుగు.. ఇవన్నీ సింబాలిక్‌గా కథలోని ఏదో లోతైన అంశాన్ని చెబుతున్నట్టు గోచరిస్తున్నాయ్. ఇటీవల విడుదలైన తొలిపాట 'ఓ సుందరి' చార్ట్‌బస్టర్‌గా నిలిచిందని, సత్యదేవ్, దీప థామస్‌లపై చిత్రీకరించిన ఈ మెలొడీని వింటేజ్ ప్రేమ ను ప్రతిబింబించేలా వెంకటేశ్ మహా తెరకెక్కించాడని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పర్మార్, సంగీతం: స్మరణ్ సాయి.



# పోలీస్ ఆఫీసర్ తిరుపతి తడాఖా

సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రలుగా రూపొందుతున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకుడు. వడ్డేపల్లి శ్రీవాణీనాథ్ర, యశ్వంత్ రాజ్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో సముద్రఖని 'తిరుపతి' అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోలీస్ ఆఫీసర్ తిరుపతిగా అద్భుతమైన స్క్రీన్ ప్రెజన్స్‌తో సముద్రఖనిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రమేశ్ కుశేందర్‌రెడ్డి, సంగీతం: గ్యాని, నిర్మాణం: మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రై. లిమిటెడ్.



# అది స్త్రీకి దేవుడు ఇచ్చిన హక్కు

పిల్లల్ని కనడానికి పెళ్లే అవసరం లేదు. ఒక ప్రాణానికి జన్మనివ్వాలనే కోరికను సామాజిక హోదాతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు' అంటూ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చేసింది సహజనటి నిత్యామీనన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ఆమె మాట్లాడిన మాటలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. 'నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. కానీ కొందరు పెళ్లి లేనిదే జీవితమే వ్యర్థం అన్నట్టు మాట్లాడుతుంటారు. వారికి నేను వ్యతిరేకం. మరో జీవికి జన్మనివ్వడం అనేది జన్మతహః స్త్రీకి భగవంతుడిచ్చిన హక్కు. దానికి పెళ్లితో ప్రమేయం లేదు. తల్లి కావాలనుకోవడం పూర్తిగా వ్యక్తిగత నిర్ణయం' అని పేర్కొన్నది నిత్యామీనన్.

